

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 109 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 16 ఏప్రిల్ 2025 | వెల : 2-00




## ఇక వర్గీకరణకు ఆర్డినెన్స్

- మంత్రిమండలి ఓకే
- నాడు బాబు హయాంలోనే ఎస్సీ వర్గీకరణ
- తిరిగి ఆయన నేతృత్వంలోనే ఆర్డినెన్స్
- ఆ ఎజెండాలో తొలి అంశంగా చేర్చి ఆమోదం
- మూడు కేటగిరీలుగా ఎస్సీలను వర్గీకరించిన మిశ్రా కమిషన్
- రెల్లి, మాదిగ, మాల ఉపకులాలు గ్రూప్-1, 2, 3గా విభజన
- వరుసగా 1, 6.5, 7.5% రిజర్వేషన్
- వచ్చే అసెంబ్లీ భేటీలో చట్టబద్ధత

**స్వర్ణసాగరం అమరావతి**

ఎస్సీ వర్గీకరణ అమలుకు చిక్కులు తొలగిపోయాయి. ప్రభుత్వం ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తిచేసి విద్యా, ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం వేసిన రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికను గతనెల 17న కేబినెట్ ఆమోదించింది. మంగళవారం కేబినెట్‌లో మొదటి అజెండాగా చేర్చి వర్గీకరణపై ఆర్డినెన్స్‌ను ఆమోదించారు. ఇక గవర్నర్ ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో అమల్లోకి రానుంది. నిజానికి, ఈ ప్రక్రియకు గతంలో తన హయాంలోనే చంద్రబాబు నాంది పలకడం విశేషం. ఎస్సీల్లో మాదిగలు, రెల్లి కులస్థులు ఆర్థికంగాను, సామాజికంగాను వెనుకబడి ఉన్నారంటూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను ఉమ్మడి ఏపీలో ఆయన చేపట్టారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. తిరిగి ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతోనే మళ్లీ కార్యరూపం దాల్చింది. ఈ క్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మిశ్రా కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఎస్సీలను గ్రూప్-1, 2, 3లుగా కమిషన్ విభజించింది. గ్రూప్-1లో అత్యంత వెనుకబడిన రెల్లి కులస్థులను చేర్చింది. జనాభా ప్రాతిపదికన వారికి 1 శాతం రిజర్వేషన్ కల్పించింది. జనాభా దామాషాలో రెండో స్థానంలో ఉన్న మాదిగల ఉపకులాలను గ్రూప్-2 కింద చేర్చి, 6.5 శాతం రిజర్వేషన్, జనాభా ఎక్కువగా ఉన్న మాలలను గ్రూప్-3 కింద పరిగణించి 7.5% కేటాయించింది.

**మరో నెలపాటు కమిషన్**

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను మరో నెల పాటు.. అంటే మే 11 వరకు కొనసాగిస్తూ -**మిగతా2లో**



## మద్యం స్కామ్‌లో సాయిరెడ్డికి పిలుపు

- 18న విచారణకు రావాలంటూ సిట్ నోటీసు
- అయితే, 17న రాగలనన్న సాయిరెడ్డి.. సిట్ ఓకే
- స్కాంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డేనని గతంలో సాయిరెడ్డి వ్యాఖ్య

**స్వర్ణసాగరం అమరావతి**

వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) మరో అడుగు ముందుకేసింది. మద్య నిషేధం హామీ ఇచ్చి దేశంలో ఎక్కడా లేని ధరలతో మందుబాబులను దోచుకుని, నాసిరకం మద్యం సరఫరాతో వారిని తీవ్ర అనారోగ్యానికి గురి చేసిన తాడేపల్లి బాస్ చీకటి గుట్టుమట్లు తెలిసిన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి నోటీసు జారీ చేసింది. ఈ నెల 18న విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలోని సిట్ ఆఫీసుకు ఉదయం 10గంటలకు రావాలని దర్యాప్తు అధికారి పేరుతో ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు. సెక్షన్ 179ప్రకారం -**మిగతా2లో**



## 2న అమరావతికి మోదీ

- రాజధాని పనుల పునరుద్ధరణకు శ్రీకారం
- వెలగపూడిలో భారీ బహిరంగ సభ
- పనులన్నీ మూడేళ్లలో పూర్తిచేసి తీరాలి
- వైసీపీది కుటిల రాజకీయం.. కుల మతాలు, ప్రాంతాల నడుమ చిచ్చుకు కుట్ర
- వక్ఫ్ బిల్లుపై ఆ పార్టీది సెల్ఫ్‌గోల్
- మన సంస్కరణలకు మైలేజీ రావడం లేదు
- పీ4లో మంత్రులూ భాగస్వాములు కావాలి
- కేబినెట్‌లో ముఖ్యమంత్రి పిలుపు

## వెల్కమ్ టీసీఎస్

- టీసీఎస్‌కు రుషికొండలో 21.6 ఎకరాలు
- ఎకరాకు 99 పైసల లీజు మాత్రమే
- 1370 కోట్లతో ఆపరేషన్స్ సెంటర్
- 12 వేల మందికి ఉద్యోగావకాశాలు
- పలుమార్లు టాటా సన్స్ చైర్మన్‌తో చంద్రబాబు, లోకేశ్ చర్చలు
- సొంత క్యాంపస్ ఏర్పాటుకు స్థలం కోరిన టీసీఎస్
- మరిన్ని పెద్ద కంపెనీలను ఆకర్షించే అవకాశం



**స్వర్ణసాగరం విశాఖపట్నం :**

ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస)కు రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచింది. టీసీఎస్ ఆపరేషన్స్ సెంటర్ ఏర్పాటు కోసం విశాఖపట్నంలో 21.6 ఎకరాల భూమిని కేటాయించింది. అది కూడా... ఎకరాకు కేవలం 99 పైసల అత్యంత నామమాత్రపు లీజు నిర్ణయించింది. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్ర మంత్రివర్గం మంగళవారం ఆమోద ముద్ర వేసింది. దీని ప్రకారం... ఐటీలో మేటి కంపెనీగా ఉన్న టీసీఎసకు రుషికొండలో 21.6 ఎకరాలను కేటాయిస్తారు. దీనిని తొలుత ఉచితంగానే ఇవ్వాలని భావించినప్పటికీ... 'ఎంతో కొంత' మొత్తం లీజుగా ఉండాలన్న నిబంధన మేరకు, 99 పైసల నామమాత్రపు లీజు నిర్ణయించారు. ఒకరకంగా చెప్పాలంటే, ఇది పూర్తి ఉచితంగా ఇచ్చినట్లే. ఇప్పటిదాకా ఏ సంస్థకూ రాష్ట్రంలో ఇలా భూమి కేటాయించలేదు. విశాఖలో ఏర్పాటు చేయబోయే కేంద్రంలో టీసీఎస్ రూ. 1,370 కోట్లు పెట్టుబడిగా పెడుతుంది. దశల వారీగా 12 వేల నుంచి 15వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది.

**వరుస చర్చలు.. భేటీలు**

విశాఖను ఆర్థిక, ఐటీ రాజధానిగా తీర్చిదిద్దుతామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిని వాస్తవరూపంలోకి తీసుకొచ్చేందుకే... ఇప్పుడు టీఎసఎసకు నామమాత్ర ధరకు భూమి కేటాయించారు. చంద్రబాబు గత ఏడాది ఆగస్టులో 'టాటా సన్స్' చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో




**స్వర్ణసాగరం చండీగఢ్::**

చండీగఢ్: ధనాధన్ ఫార్మాట్‌లో నిజంగా ఇది అద్భుతమే. 200కి పైగా స్కోర్లు చేసినా గెలవడంపై సందేహాలు నెలకొన్న వేళ.. లోస్కోరింగ్ థ్రిల్లర్ అభిమానులను ఉర్రూతలూగించింది. తమ చివరి మ్యాచ్‌లో 245 పరుగులు బాదినా పంజాబ్ కింగ్స్ ఓడిన విషయం తెలిసిందే. కానీ మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 111 రన్స్ మాత్రమే సాధించి.. తమ బౌలర్ల ప్రతిభతో కాపాడుకున్న తీరు మాత్రం ఔరా.. అనిపించక మానదు. భీకర బ్యాటింగ్ లైనప్ కలిగిన కేకేఆర్‌కు ముకుతాడు వేసిన స్పిన్నర్ చాహల్ (4/28) గేమ్‌చేంజర్‌గా నిలిచాడు. చివర్లో రస్సెల్ (17) కాస్త భయపెట్టినా పంజాబ్ 16 పరుగుల తేడాతో అపూర్వ విజయం దక్కించుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు కుప్పకూలింది. ప్రభ్‌సిమ్రన్ (15 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 30), ప్రియాన్ష్ ఆర్య (12 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 22), శశాంక్ సింగ్ (17 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 18) మాత్రమే రాణించారు. ఆ తర్వాత ఛేదనలో కోల్‌కతా 15.1 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. రఘువంశీ (37), రహానె (17) ఆకట్టుకున్నారు. జాన్సెన్‌కు మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా చాహల్ నిలిచాడు.

## విమానాశ్రయం కోసమే అదనపు భూ సమీకరణ



- రాజధానిలో ఎయిర్‌పోర్టు కోసం.. ఐదు వేల ఎకరాలు అవసరం
- ల్యాండ్ పూలింగ్‌లో తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధుల విన్నపం
- దీంతో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు, ఇతర పనులకు వేల ఎకరాలు అవసరం
- రాజధానిలో క్రీడా నగరం నిర్మిస్తాం
- మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడతో మహా నగరం ఏర్పాటు
- పురపాలక మంత్రి నారాయణ వెల్లడి
- అనంతవరంలో గ్రావెల్ కొండల పరిశీలన

## నేషనల్ హెరాల్డ్ కేసు ఏ1 సోనియా ఏ2 రాహుల్‌గాంధీ

- చార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. సామ్ పిట్రోడా, సుమన్ దూబేపైనా అభియోగాలు
- విచారణార్హమా? కాదా?.. 25న కోర్టు నిర్ణయం
- ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా
- ఇది చట్టబద్ధ పాలన ముసుగులో ప్రభుత్వ దాడి
- విపక్షంపై రాజకీయ ప్రతీకారం: కేసీ వేణుగోపాల్
- నేడు దేశవ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పిలుపు



**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**

నేషనల్ హెరాల్డ్ కేసు మరోమారు జాతీయ స్థాయిలో రాజకీయంగా ఓ కుదుపు కుదిపింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు మంగళవారం ఈ కేసులో రౌస్‌అవెన్యూ ప్రత్యేక కోర్టులో చార్జిషీటు(ప్రాసిక్యూషన్ కంప్లైంట్) దాఖలు చేశారు. ఆ అభియోగపత్రాల్లో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని ఏ1గా, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఏ2గా పేర్కొంది. దీనిపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డాయి. బుధవారం దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చాయి. సోనియా, రాహుల్‌పై ఏదైనా కేసులో చార్జిషీట్ దాఖలవ్వడం ఇదే మొదటిసారి. ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌ను స్వీకరించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి విశాల్‌గోగ్నే..ఈనెల 25న అభియోగపత్రాలపై విచారణ చేపడతామని వ్యాఖ్యానించారు. ఈ చార్జిషీట్ విచారణార్హమా? కాదా? అన్నదానిపైనా ఈనెల 25న నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఇదే కేసుకు సంబంధించి ఈడీ శుక్రవారం

- **మిగతా2లో**

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# వెల్కమ్ టీసీఎస్

-మొదటిపేజీ తరువాయి

**వరుస చర్చలు.. భేటీలు**

విశాఖను ఆర్థిక, ఐటీ రాజధానిగా తీర్చిదిద్దుతామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిని వాస్తవరూపంలోకి తీసుకొచ్చేందుకే... ఇప్పుడు టీఎసఎసకు నామమాత్ర ధరకు భూమి కేటాయించారు. చంద్రబాబు గత ఏడాది ఆగస్టులో 'టాటా సన్స్' చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఆ తర్వాత... అక్టోబరులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ముంబైలోని టాటా హౌస్‌లో చంద్రశేఖరన్‌తో చర్చలు జరిపారు. నవంబరులో చంద్రబాబు మరో విడత చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. విశాఖలో టీసీఎస్ ఆపరేషన్స్ సెంటర్ ఏర్పాటు కానుందని ప్రభుత్వ వర్గాలు అప్పుడే సంకేతాలు పంపించాయి. మరోవైపు... రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మండలికి కో-చైర్మన్‌గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. ఇదే క్రమంలో... ఇప్పుడు విశాఖలో టీసీఎసకు 21.6 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.



**ఇతర కంపెనీలకు 'ఆకర్షణ'గా...**

విశాఖలో ఐటీ పరిశ్రమకు టీసీఎస్ 'యాంకర్'గా పని చేస్తుందని... మరిన్ని ఐటీ కంపెనీలూ తరలి వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ సీఎంగా ఉండగా సనంద్‌లో టాటా మోటార్స్‌కు చౌకగా స్థలం కేటాయించారు. ఆ తర్వాత సనంద్ ప్రఖ్యాత ఆటోమొబైల్ హబ్‌గా రూపుదిద్దుకుంది. ఇదే క్రమంలో... టీసీఎస్ రాకతో విశాఖ దేశంలోని ప్రముఖ ఐటీ హబ్‌లలో ఒకటవుతుందని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. నిజానికి, టీసీఎస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం హిల్ నంబరు 3లో మిలీనియం టవర్-ఏ, బీలను (సుమారు 2 లక్షల చ.అ. ప్లగ్ అండ్ ప్లే స్థలం) కేటాయించింది. అది ఆర్థిక మండలి పరిధిలో ఉండడంతో డీనోటిఫై చేసే ప్రక్రియ మొదలైంది. అయితే... తమ కార్యకలాపాలకు ఈ ప్రాంగణం సరిపోదని, సొంతం క్యాంపస్ ఏర్పాటుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని టీసీఎస్ కోరింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తూ అదే కొండపై 21.16 ఎకరాలు కేటాయించింది. అక్కడ శాశ్వత భవనాలు నిర్మించేలోగా... మిలీనియం టవర్-ఏ, బీ నుంచే టీసీఎస్ తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. బహుశా... రెండు మూడు నెలల్లోనే ఇందుకు శ్రీకారం చుట్టే అవకాశముంది. అలాగే... విశాఖ టెక్ సిటీగా ఎదిగేందుకు దోహద పడేలా పలు ఐటీ సంస్థలకు భూముల కేటాయింపునకు కూడా మంగళవారం కేబినెట్ ఆమోదం తెలిపింది.

# 2న అమరావతికి మోదీ

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనుల పునరుద్ధరణ కార్యక్రమానికి మే 2న ప్రధాని మోదీ వస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రధాని పర్యటన వివరాలను మంత్రివర్గ సహచరులకు ఆయన తెలియజేశారు. తుళ్లూరు మండలం వెలగపూడిలో ఉగాది రోజున పీ4 కార్యక్రమం జరిపిన ప్రదేశంలోనే ప్రధానమంత్రి కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు చెప్పారు. అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులను కోరారు. గత ఐదేళ్లలో అమరావతిలో వైసీపీ పాలకులు విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. 'సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లను ఆమోదించాం. మూడేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో వీటి నిర్మాణం పూర్తి చేయాలి. మంత్రుల చాంబర్లు, సంబంధిత హెచ్‌వోడీ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా చూడాలి. అంతర్గత వసతులు ఎలా ఉండాలన్న అంశంపై స్పీకర్‌తోపాటు మంత్రులు పి.నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, లోకేశ్ సభ్యులుగా ఓ కమిటీ ఏర్పడాలి' అని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో మరింత వేగవంతంగా స్పందించాలన్నారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసు జోక్యం లేకుండా చూడాలని చెప్పారు. చేపట్టిన సంస్కరణలకు రావలసినంత మైలేజీ రావడం లేదన్నారు. ఇటీవలి కాలంలో ఉన్నతాధికారుల అవినీతి తీవ్ర చర్చనీయాంశమవుతోందని, అవినీతి ఏ రూపంలో ఉన్నా, ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని.. ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా ఏమన్నారంటే..



**చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని..**

వైసీపీ కులాలు, మతాలు, ప్రాంతాల నడుమ చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. పాస్టర్ ప్రవీణ్ మరణంపై క్రైస్తవులను, టీటీడీ గోశాల విషయంలో హిందువులను, వక్ఫ్ బిల్లుపై ముస్లింలను రెచ్చగొట్టే విధంగా కుటిల రాజకీయం చేస్తోంది. పాస్టర్ ప్రవీణ్ విషయంలో సాంకేతిక ఆధారాలతో వైసీపీ ప్రచారానికి చెక్ పెట్టాం. అయినా కోర్టులను ఆశ్రయిస్తున్నారు. పాస్టర్ల ముసుగులో రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు. టీటీడీ గోశాల విషయంలోనూ వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను బయటపెట్టడం ద్వారా వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టగలిగాం. వక్ఫ్ బిల్లు విషయంలో ఆ పార్టీ సెల్ఫ్‌గోల్ వేసుకుంది. లోక్‌సభలో బిల్లును వ్యతిరేకించి.. వైసీపీ, రాజ్యసభలో దానికి మద్దతుగా ఓటేసింది. ఇప్పుడు ముస్లింలను మభ్యపెట్టేందుకు సుప్రీంకోర్టులో కేసు వేసింది. ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు టీడీపీపై దుష్ప్రచారం చేస్తోంది. ఎస్సీ వర్గీకరణ విషయంలోనూ ఇంతే. మనం తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో అయోమయం ఉండకూడదు. ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు దాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు కార్యకర్తలకు, క్షేత్రస్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉండాలి. తక్షణం పీ-2 కార్యక్రమంలో మంత్రులందరూ భాగస్వాములు కావాలి. మీమీ నియోజకవర్గాల పరిధిలో గానీ, రాష్ట్రంలో ఇంకెక్కడైనా గానీ పేద కుటుంబాలను ఎంపిక చేసుకుని వారికి అండగా నిలవాలి. వాటిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్ది మార్గదర్శకులుగా నిలవాలి. అప్పుడే మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాం. సూర్యఘర్ అమలులో మరింత వేగం పెరగాలి. ప్రభుత్వ భవనాలన్నిటిపై సౌర విద్యుదుత్పత్తికి ప్రాధాన్యమివ్వాలి, పంచాయతీలకు కరెంటు బిల్లుల చెల్లింపు భారంగా ఉన్న నేపథ్యంలో పంచాయతీల పరిధిలో సౌర విద్యుదుత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. దీనివల్ల కరెంటు బిల్లుల రూపంలో ప్రస్తుతం చేస్తున్న ఖర్చులో చాలా ఆదా అవుతుంది.

# విమానాశ్రయం కోసమే అదనపు భూ సమీకరణ

-మొదటిపేజీ తరువాయి

**గుంటూరు:** రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు క్రీడా నగరం కూడా నిర్మించనున్నట్టు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అదేవిధంగా తాడేపల్లి, మంగళగిరి, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి మెగా సిటీ(మహా నగరం) ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్టు తెలిపారు. ఒక్క విమానాశ్రయాన్నే ఐదు వేల ఎకరాల్లో నిర్మించనున్నట్టు తెలిపారు. అయితే, రైతుల నుంచి భూ సమీకరణ ద్వారా భూమిని తీసుకోవాలని.. స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారని.. ఇదే జరిగితే మరింత భూమి అవసరం అవుతుందన్నారు. రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అవసరాలకు 30-40 వేల ఎకరాలు అవసరం అవుతాయని తెలిపారు.

ప్రభుత్వం వద్ద 5 వేల ఎకరాలు ఉంటాయని చెప్పారు. అయితే, పూలింగ్ విధానంలో భూములు తీసుకోవాలా? సేకరించాలా? అనే దానిపై కసరత్తు చేస్తున్నామన్నారు. భూసేకరణ విధానంలో అయితే, రిజిస్ట్రేషన్ ధరకు రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని, అలా కాకుండా భూసమీకరణ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందని.. ఈ ప్రాంత ఎమ్మెల్యేలు తనకు చెప్పారన్నారు. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందన్నారు. రాజధానిలోని అనంతవరంలో ఉన్న గ్రావెల్ కొండలను మంగళవారం మంత్రి నారాయణ పరిశీలించారు. అనంతరం, మీడియాతో మాట్లాడారు. గత



వైసీపీ ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని, దీంతో న్యాయ పరమైన సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడానికే 8 నెలల సమయం పట్టిందని చెప్పారు. ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలను సీఆర్డీయేకు కేటాయించిందని మంత్రి చెప్పారు. రాజధానిలో క్రీడా నగరం కూడా నిర్మించనున్నట్టు తెలిపారు.

**అమరావతికి టైమ్ లైన్!**

**మరో 10 రోజుల్లో 15 వేల మందితో పనుల పరుగు.**

**ఏడాదిలోగా అధికారుల భవనాల నిర్మాణం పూర్తి.**

**4 వేల మంది అధికారులకు సకల సౌకర్యాలతో ఏర్పాటు.**

**ఏడాదిన్నరలో 350 కిలో మీటర్ల మేర ట్రంక్ రోడ్లు పూర్తి.**

**రెండున్నరేళ్లలో రైతుల లేఅవుట్‌లలో రోడ్లు పూర్తి.**

**మూడేళ్లలో ఐకానిక్ భవన నిర్మాణాలు.**

# నేషనల్ హెరాల్డ్ కేసు

## ఏ1 సోనియా ఏ2 రాహుల్‌గాంధీ

-మొదటిపేజీ తరువాయి

అసోసియేట్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేయనున్నట్లు నోటీసులు జారీ చేసిన నాలుగు రోజుల్లోనే.. చార్జిషీట్ దాఖలు కావడం గమనార్హం..! నేషనల్ హెరాల్డ్‌ను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుండగా.. ఇందులో చెరో 38 చొప్పున షేర్లతో సోనియా, రాహుల్ మెజారిటీ వాటాదారులుగా ఉన్నారు. నేషనల్ హెరాల్డ్‌కు ఢిల్లీలోని బహదూర్‌షా జాఫర్ మార్గ్‌లోని ఐకానిక్ హెరాల్డ్‌హౌసతోపాటు.. ముంబై, లఖ్‌నవూల్లో ఆస్తులున్నాయి. నిజానికి భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో ఏజేఎల్‌ను స్థాపించి, నేషనల్ హెరాల్డ్‌ను ప్రారంభించారు. యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా, రాహుల్‌గాంధీలకు చెందినది. అయితే.. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన ఆస్తులను సోనియా, రాహుల్ గాంధీ రూ.50 లక్షలకు యంగ్ ఇండియా కంపెనీకి బదిలీ చేశారు. ఆ ఆస్తుల వాస్తవ విలువ రూ.2 వేల కోట్లుగా ఉంటుంది. బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్యన్ స్వామి దీనిపై 2012లో పటియాలా హౌస్ కోర్టులో ఫిర్యాదు చేశారు. తొలుత ఐపీసీలోని సెక్షన్ల కింద కేసు నమోదైంది. 2021లో మనీల్యాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగింది. ఈడీ కంప్లైంట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్)ను నమో దు చేసి, దర్యాప్తు ప్రారంభించింది. 2022లో రాహుల్‌గాంధీ, సోనియాలకు సమన్లు జారీచేసి, విచారణను కొనసాగించింది. మంగళవారం కోర్టులో దాఖలు చేసిన అభియోగపత్రాల్లో సోనియాగాంధీని ఏ1గా, రాహుల్‌గాంధీని ఏ2గా పేర్కొంది. కాంగ్రెస్ నేత సామ్ పిత్రోడా, జర్నలిస్టు సుమన్ దూబే, యంగ్ ఇండియా కంపెనీని నిందితుల జాబితాలో చేర్చింది.

**విచారణకు హాజరైన వాద్రా**

హరియాణాలో జరిగిన భూఒప్పందంపై మనీల్యాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్న ఈడీ నుంచి సమన్లు రావడంతో.. రాబర్ట్‌వాద్రా మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈడీ ఆయనను దాదా పు 6 గంటల పాటు విచారించి, తిరిగి బుధవారం రావాలని ఆదేశించింది. ఈ సందర్భంగా వాద్రా మద్దతుదారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈడీ విచారణకు ముందు వాద్రా మీడియాతో మాట్లాడుతూ.. 2008 భూలావాదేవీకి సంబంధించి ఎలాంటి అక్రమాలు లేవన్నారు.

**నేడు దేశవ్యాప్త ఆందోళనలు**

కేంద్రంలోని బీజేపీ.. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ నేత జైరాంరమేశ్ సహా.. పలువురు మంగళవారం ఎక్స్‌లో స్పందించగా.. బుధవారం దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనను విడుదల చేశారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ చార్జిషీట్‌ను దాఖలు చేయడాన్ని భారత జాతీయ కాంగ్రెస(ఐఎన్‌సీ) ముక్తకంఠంతో ఖండిస్తోందని కేసీ వేణుగోపాల్ అన్నారు. నేషనల్ హెరాల్డ్‌కు చెందిన ఆస్తులను ఏకపక్షంగా, అన్యాయంగా సీజ్ చేయడాన్ని ఖండించారు. "ఇది(తాము లేవనెత్తుతున్న అంశం) న్యాయ విధానానికి సంబంధించిన అంశం కాదు. ఈ చర్య చట్టబద్ధ పాలన(రూల్ ఆఫ్ లా)ను ముసుగుగా ధరించి, చేస్తున్న ప్రభుత్వ-ప్రాయోజిత నేరం. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ చర్య.. ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యను నిరసిస్తూ బుధవారం దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని ఆయన అన్ని పీసీసీలను ఆదేశించారు. అన్ని రాష్ట్రాల్లోని ఈడీ ఆఫీసులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# మద్యం స్కామ్‌లో సాయిరెడ్డికి పిలుపు

-మొదటిపేజీ తరువాయి

ఈ నోటీసు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే, ఆ రోజు తనకు వేరే పనులు ఉన్నాయని, 17వ తేదీ అయితే రాగలనని సాయిరెడ్డి తెలిపారు. ఇందుకు సిట్ అధికారులు అంగీకరించారు. కాగా, లిక్కర్ స్కామ్‌లో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని గత నెల 12న కాకినాడ పోర్టు కేసులో విజయవాడ సీఐడీ అధికారుల ముందు హాజరైన సమయంలో విజయసాయి రెడ్డి మీడియా ముఖంగా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

జగన్ అక్రమాస్తుల కేసులతోపాటు ఆయన పార్టీ వైసీపీలో నంబర్ టూ గా ఉంటూ ఇటీవలే రాజకీయాలకు దూరమైన సాయిరెడ్డి నాడు (2019) లిక్కర్ వ్యవహారంలో చక్రం తిప్పారు. ఆ తర్వాత రాయల సీమకు చెందిన ఎంపీ మిథున్ రెడ్డి చేతికి అంతా వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది. ఆయన తర్వాత రాజ్ కసిరెడ్డి ఏడంచెల వ్యవస్థను నడిపించడంలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడైంది. లిక్కర్ బాక్స్‌పై రూ.150 నుంచి రూ.600వరకూ వసూలుచేసి నెలకు రూ.60కోట్లకు తగ్గకుండా చేర్చాల్సిన చోటుకు చేర్చడంలో రాజ్ కసిరెడ్డిది కీలక పాత్రగా గతంలో సీఐడీ తేల్చింది. నాసిరకం మద్యం కొనుగోలు, సరఫరా వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 20వేల కోట్ల రూపాయల వరకూ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇప్పటికే ప్రకటించారు. దీంతోపాటు మద్యం కొనుగోలు, లైసెన్స్‌ల మంజూరు, కమీషన్లు, లంచాల రూపంలో నాలుగు వేల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు సీఐడీ ఇప్పటికే నిగ్గు తేల్చింది.

# ఇక వర్గీకరణకు ఆర్డినెన్స్

-మొదటిపేజీ తరువాయి



**మరో నెలపాటు కమిషన్**

రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను మరో నెల పాటు.. అంటే మే 11 వరకు కొనసాగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులిచ్చింది.

**గ్రూపు 1: రెల్లి, ఉపకులాలు 12, రిజర్వేషన్ : 1 శాతం**

1. రెల్లి, 2.బాపురి, 3.చాచాటి, 4.చండాల, 5.దండాసి, 6.డోమ్, డోంబారా, పైడి,పానో, 7.ఘాసీ, హడ్డి, చాచండి, 8.గోదగలి, గోదగుల, 9.మోహ్తర్, 10.పాకీ, మోతి, తోటి, 11. పామిడి, 12. సప్రు

**గ్రూపు 2: మాదిగ, ఉపకులాలు 18, రిజర్వేషన్ : 6.5శాతం**

1.మాదిగ, 2.అరుంధతీయ, 3.బిండ్లా,4.చామర్, మోచి, మూచి, చామర్-రవిదాస్, చామర్-రోహిదాస్, 5. చంబార్, 6.ధక్కల్, డొక్కల్వర్, 7. ధోర్, 8. గోదారి, 9.గోసంగి, 10.జగ్గలి, 11. జంబువులు, 12.కొలుపులవాండ్లు, 13. మాదిగ దాసు, మస్తీన్, 14. మాంగ్, 15. మాంగ్‌గరోడి, 16. మాతంగి, 17. సముగర, 18. సింగోళ్లు, చిందోళ్లు.

**గ్రూప్ 3: మాల, ఉపకులాలు 29, రిజర్వేషన్ : 7.5 శాతం**

1. ఆదిద్రావిడ 2. అనముక, 3. ఆరాయ్ మాల, 4. ఆర్వా మాల, 5. బరికి, 6. బ్యాగార, బ్యాగారి 7. చాలవడి, 8. ఎల్లమలావారు, ఎల్లమ్మలవాండ్లు, 9.హొలెయ, 10. హొలెయ దాసరి, 11. మాదసీ కురవ, మాదరి కురవ, 12.మహర్ 13. మాల, మాల అయ్యవారు, 14.మాలదాసరి, 15. మాల దాసు, 16. మాల హన్నై, 17. మాలజంగం, 18. మాల మస్తీ, 19.మాల సాలే, నెట్టికాని, 20. మాల సన్యాసి, 21.మన్నే, 22. ముండాల, 23. సంబం, 24. యాతాల, 25.వల్లువన్, 26. ఆదిఆంధ్ర, 27.మష్టి, 28.మిథ అయ్యాల్వార్, 29. పంచమ, పరియా.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 15

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ , అన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ , ఆదేశాల మేరకు మంగలవారం డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల, లింబియా తండా ,హుణ్యతండ గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకపోతే దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని ప్రజలు బిజేపి కి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తీర్మానం కాపీని అందించారని తెలిపారు.కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జగదీష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాణోత్ శ్రీను నాయక్, పగిడిపాల వెంకటేశ్వర్లు, డిజె శ్రీను నాయక్,మాజీ ఎంపిటిసి శ్రీను నాయక్, మేకపోతుల శ్రీనివాస్, హనుమా , బుద్ధిస్ట సొసైటీ జిల్లా అధ్యక్షుడు చిలుకబత్తిని మాణిక్యరాజు, బండి ఉదయ్, నాగభూషణం, వీరాబాబూ, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# మోరుబాగల్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

గుడిబండ, స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మోరుబాగల్ గ్రామంలో ఘనంగా అంబెద్కర్ జయంతి జరుపుకొన్నారు. బానిస సంకెళ్లను తన రాతలతో భారత రాజ్యాంగాన్ని రచించిన మేధావి, అంటరానితనాన్ని వెంటపడి తరిమిన గొంతు కుల నిర్మూలన కురుక్షేత్రంలో పిడికిలి బిగించి పోరాడిన శక్తి, మతం కంటే మానవత్వం గొప్పదని చెప్పిన వ్యక్తి, పేదరికంలో మగ్గిపోతున్న లక్షలాదిమంది వైపు నిలబడిన సైన్యం, బడుగు జీవుల పాలిట నిలువెత్తు ధైర్యం, స్వేచ్ఛ సమానత్వం సోదర భావం వంటి సిద్ధాంతాలపై ఆధారపడే నూతన సమాజానికి బాటలు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా మోరుబాగల్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత మహిళలు హరతులతో గ్రామ విదుల గుండా ఊరేగింపుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా భారతీయ అంబెద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి బి యం యంజారప్ప వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోరుబాగల్ అంబేద్కర్ కాలనీ నాయకులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దుకాణాదారులు బాణ సంచాలుకు అనుమతులు తప్పనిసరి



## డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

టపాసుల దుకాణా దారులు అనుమతులు భద్రత ప్రమానాలు నిబంధనలు ఉల్లంగించినట్లయితే ప్రభుత్వం పరమైన చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు కనిగిరి డివిజన్ పరిధిలో టపాసుల దుకాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయా? నిబంధనలు పాటిస్తున్నారా లేదా?అగ్నిమాపక పరికరాలు పనిచేస్తున్నాయా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ కనిగిరి డివిజనల్ పరిధిలో టపాసుల దుకాణాదారులు అనుమతులు భద్రత ప్రమానాలు తప్పకుండ ఉండాలాన్నారు.ప్రతిఒక్కరూ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే గోదాములు, దుకాణాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావలి ఎస్సై లు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు



## ఎంపీపీ శేఖర్ రెడ్డి

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 15.

వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందుస్తూ చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాలతో పాటు నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి మంచినీటి పథకాల పని తీరును పరిశీలించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పంచాయతీ తీర్మానాలు పొందిన ప్రాంతాల్లోని ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. రైతుల కోసం ఏర్పాటు చేసి ఉన్న గోదాములను రైతులకు ఉపయోగకరంగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ప్రిస్కెల్లా ఎంపీడీవో ప్రమీల రాణి వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అరాచక శక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి





## జడ్పిటిసి సభ్యురాలు నన్నెం ప్రిస్కిల్లా

పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 15.

కూటమి ప్రభుత్వం అండతో మానవ విలువలను విస్మరించి రాక్షసుల్లా ప్రవర్తిస్తున్న ఐ టి డి పి అరాచకా శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక జడ్పిటిసి సభ్యురాలు నన్నెం ప్రిస్కిల్లా డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు చేరుకుని స్థానిక ఎస్సై నాగరాజును కలిసి ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, శ్రీమతి వైయస్ భారతి పై ఐ టిడిపి ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న అసభ్యకరమైన పోస్టులపై ఖండిస్తూ నిందితులను వెంటనే శిక్షించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైయస్సార్ కుటుంబ ప్రతిష్టను దిగజార్చేలా ప్రవర్తిస్తున్న వారిని వెంటనే శిక్షించాలన్నారు ఐ టీడీపీని వెనుక ఉండి నడిపిస్తున్న మంత్రి లోకేష్, హెూంమంత్రి అనిత స్పందించి నిందితులను శిక్షించాలన్నారు. రాజ్యాంగ చట్టాలు దేశంలోని ప్రతి ఒక్కరికి సమానమని హితవు పలికారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధారాణి, ఎంపీటీసీలు సుజాత, సునీత సర్పంచులు లక్ష్మి, కల్పన, చిత్ర పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శైలజ, మాజీ ఎంపీటీసీ శ్రీదేవి, వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతోపులో ఉచిత వైద్య శిబిరాలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15



మండలంలోని చిం తోపు గ్రామంలో మంగళవా రంవెంకటాచలం ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య శాల మరియు నెల్లూరు నారాయణ దంత వైద్యశాల విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. స్థానిక నేత మాగుంట రమణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగాపంచాయతీ కార్యదర్శి నాదెండ్ల మంజుల మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో చికిత్సలు జరుపుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు నేరుగా గ్రామాలకు వచ్చి సేవలు అందించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవరాల ప్రవీణ్ లాలం చంద్రశేఖర్ కోటేశ్వరరావు, ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల సిబ్బంది ఆప్తోమిస్ట్ ఎన్ సుమంత్ కోఆర్డినేటర్ పి అనూ బ్ బాబు నేత్ర సిబ్బంది ఏ శిరీషనారాయణ దంతవైద్యశాల వీఆర్ ఓ నరేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అండీంచాలి

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



గ్రామీణ ప్రజలుకు మెరుగైన వైద్య సేవలు అందించెందుకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. సీ ఎస్ పురం మండలం డీజి పేట నేషనల్ హైవే 167/, ప్రక్కన నూతన ప్రాధమిక ఆరోగ్యం కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఎమ్మెల్యే తో పాటు రెవిన్యూ అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాముల జయంతి ఏర్పాట్లు పరిశీలన



## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి పట్టణంలోని MBR కళ్యాణ మండపంలో ప్రభుత్వం నిర్వహించనున్న పొట్టి శ్రీరాముల జయంతి ఏర్పాట్లును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మంగళవారం పరిశీలించ్చారు.అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు చూచించ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.'

# బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలలో పాల్గొన్న గునే మోరుబాగల్ దళిత నాయకులు



గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

పెనుగొండ పట్టణం అంబెద్కర్ సర్కిల్ ఆవరణంలో శుక్రవారం బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని సవిధాన భారత రాజ్యాంగం ఒక్క భారత దేశంలో మాత్రమే ఉందని అలాంటి భారతదేశంలో మనందరం జన్మించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో గునే మోరుబాగల్ గ్రామానికి చెందిన దళిత నాయకులు రమేష్, శివకుమార్, మూర్తి, రంగనాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్ష ప్రభావిత బాధితులకు పరిహారం అందేలా చూడాలని ఆర్డిఓను కోరిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

కనిగిరి పట్టణంలోని సురా పాపిరెడ్డి నగర్ లో రెండు రోజుల క్రితం గాలివాన బీభత్సానికి రెండు రేకుల ఇల్లు కూలిపోగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మంగళవారం సిబ్బందితో కలిసి కూలిన ఇళ్లను పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ కలిశారు. ఇటీవల గాలి వాన బీభత్సానికి శివారు కాలనీలలోని పలు నివాసాలు కూలిపోయాయని, శంఖవరంలో కూడా ఓ మహిళ గోడకూలి మృతి చెందిందని ఆర్డిఓ కు వినతి పత్రం సమర్పించి బాధితులకు నష్టపరిహారం అందే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డిఓ బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 15**

హుజుర్ నగర్ పట్టణంలో 19 వ వార్డ్ ఇంచార్జ్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ మరియు నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షైక్ సైదా ఆధ్వర్యంలో బాధితుడు యల్లవుల లింగయ్య కుటుంబానికి 60000/ వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వార్డు సభ్యుల సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఎల్లవుల రమేష్ కలిసి అందించడం జరిగింది.వార్డు అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ మరియు షైక్ సైదా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా వస్తున్నాయని గతంలో 30% ఇస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 40% పేమెంట్ ఇస్తుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వార్డు పరిధిలో ఏ కుటుంబంలో ఎవరికి ఏది జరిగినా తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ ఇస్తే అందుబాటులో ఉంటామని గౌరవ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చలువతో రాష్ట్ర ప్రజలందరికీ రేషన్ షాపుల ద్వారా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడంతో ప్రజలందరూ సంతోషాలతో పండుగ చేసుకుంటున్నారని ప్రజలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాయలసీమ జోన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసమూర్తి



**పూతలపట్టు స్వర్ణ సాగర్ ఏప్రిల్ 15**

శ్రీనివాస్ మూర్తి, కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ పిహెచ్ సి పూతలపట్టు వారిని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, సెక్రటరీ భోగి, డిస్ట్రిక్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జ్ఞాన శేఖర్ తదితరులు ఈరోజు వారిని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలిసి శ్రీనివాస్ మూర్తి గారిని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, రాయల సీమ జోన్ ప్రధాన కార్యదర్శి గా రాష్ట్ర కార్య వర్గం, నియమించడం పట్ల ఈరోజు మధ్యాహ్నం వారిని దుశ్యాలువతో చందన మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక ఎంబీబీఎస్ మెడికల్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ అసిస్టెంట్ ఆన్సర్ భాష మృతి

**పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 15**



చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో తాసిల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆన్సర్ బాషా గారు మంగళవారం ఈ రోజు ఉదయం 6:00 గుండెపోటుతో మృతిచెందారు.అంత్యక్రియలు కలికిరి మండలం గుట్టపాలెం గ్రామంలో ఈ రోజు సాయంత్రం 4:30 గంటలకు నిర్వహించబడనున్నాయి.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని తాసిల్దార్ కార్యాలయంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# మండలంలో పారిశుద్ధ్య పనులు ఎం పీడి ఓ ధనలక్ష్మి

**ఐరాల ఏప్రిల్ 15 స్వర్ణ సాగరం**



ఐరాల మండలంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు – ఎంపిడిఓ ధనలక్ష్మి.

కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ చిత్తూరు జిల్లా సాధన కై ఐరాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో ఈ నెల 26 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు ఎంపిడిఓ ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం ఉదయం నాగంవాండ్లపల్లి మరియు 35 యర్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధి లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. రోడ్ పక్కన ఉన్న దిబ్బలు తొలగించాలని తెలిపారు. మళ్ళీ వేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఈ.ఓ.పీయార్డి శ్యామల, సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు ఏ మాధవి, తులసిరాం , తదితరులు పాల్గొన్నారు.

# పేటమిట్ట రాజన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం 2025 ఘనంగా నిర్వహించారు





**స్వర్ణ సాగరం పూతలపట్టు ఏప్రిల్ 15**

ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం 2025 మాస ఉత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామం నందు గల రాజన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. జెశ్వంత్ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం 2025 మాస ఉత్సవాల మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్య నిపుణులు డా. ఎస్. వెంకటేశ్వర రావు మరియు పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్య నిపుణులు డా. సి. సంధ్య లు పాల్గొని నోటి ఆరోగ్యం ఎంత అవసరం అనేది వివరించడం జరిగింది మరియు గ్రామం నందు అవగాహన సదస్సు మరియు ర్యాలీని నిర్వహిస్తూ నోటి ఆరోగ్యం గురించి అవగాహన కలిగించడం జరిగింది .

ఈ సందర్భంగా దంత వైద్యులు మాట్లాడుతూ నోటి పరిశుభ్రత, దంతాల పరిశుభ్రత ద్వారానే వ్యక్తికి మానసిక ప్రశాంతత లభిస్తుంది (హ్యాపీ మౌత్ ఈజ్ ఏ హ్యాపీ మైండ్) అనే థీమ్ ని పరిచయం చేశారు మరియు నోటి కాన్సర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్మిన్ ఆఫీసర్ పద్మనాభ చౌదరి, వైద్యులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనము



**తోటపల్లి గూడూరుస్వర్ణ సాగరం ఏప్రిల్ 15**

మండలంలోని చెన్న పల్లిపాలెంజిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో1986 బ్యాచ్ తరగతి విద్యార్థులు ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది:: మొదటగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి పూర్వ విద్యార్థులందరూ నివాళి అర్పించారు. ఆ బ్యాచ్ గణిత ఉపాధ్యాయుడు మోహన్ ఆధ్వర్యంలో మొత్తం 36 మంది పూర్వ విద్యార్థులని ఆహ్వానించి వారి కుటుంబ సభ్యులతో సహా పాత జ్ఞాపకాలను, అనుభవాలను, వారి యొక్క కుటుంబ స్థితిగతులను ఒకరికొకరు ఆనందంగా ఆహ్లాదకరంగా పంచుకొని, వారికి చదువు చెప్పిన తెలుగు ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ ను, హిందీ ఉపాధ్యాయిని మీనమ్మను, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి ప్రసాద్ ని ఘనంగా సన్మానించారు: ఉపాధ్యాయులు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తుపెట్టుకొని పిలిచి ఘనంగా సన్మానించినందుకు ఆనందభాష్పాలు తో గత స్మృతులను నెమరు వేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ టాపర్, పాఠశాలకి ఆర్థిక సహాయం చేసిన విజయ్ మోహన్ రెడ్డి నీ, వెంకన్నపాలెం మాజీ సర్పంచ్ ఏసోబును, వ్యాపారవేత్త దయాకర్ ను, ఆ బ్యాచ్ ఎస్ పి ఎల్ చెంచు నాయుడను ఘనంగా సన్మానించుకున్నారు.. సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాల అంతా కలియ తిరుగుతూ గత జ్ఞాపకాలను స్మరించుకుంటూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తామని ప్రధాన ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు.

# గుండెపంగు రమేష్ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం






**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 15**

కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ కు మరో జాతీయ అవార్డు లభించింది.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవకునిగా గుండెపంగు రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారానికి ఎంపిక చేసి అవార్డును అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి తాను స్వచ్ఛందంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేరిట అవార్డు తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ అవార్డు నాలో మరింత సామజిక బాధ్యతను పెంచిందని తెలిపారు.

# కురుగొండలో పౌష్టికాహార పక్షోత్సవాలు





**ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్ సుజన**

**స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 15:**

మండలంలోని కురుగొండ గ్రామంలోని ఎస్టీ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆర్ సుజనా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, తల్లులు సమావేశం నిర్వహించి పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు మొదటి వెయ్యి రోజులు సంరక్షణ, లబ్ధిదారులు తమంతట తామే పోషణ ట్రాకర్ నమోదు చేసుకునేలా, కమ్యూనిటీ ఆదారిత నిర్వహణ తదితర అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల్లో పోషకాహార లోపం నివారించడం, ఊబకాయం తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుహాసిని, అనూష, రాజేశ్వరి, ఆయుష్ వైద్యురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం కాలేజ్ విద్యార్థులను పుష్ప గుచ్ఛంతో సన్మానిస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఎంజీఎం కాలేజ్ విద్యార్థిలు ఏ.భావన మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467/470 గాను స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది. అలాగే మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో కె.జ్యోతి కుమార్ హాసిని ప్రియ 434/440 స్టేట్ 4%ష్త్ర% ర్యాంక్ సాధించింది. అలాగే సీఈసి విభాగంలో జి.కిషోర్ 490/500 స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎంజీఎం కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు

శ్రీకాళహస్తి మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలుకు విద్యా అవగాహన గురించి తెలుస్తుందని తద్వారా పిల్లలను చదివించడంలో పరిజ్ఞానం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే ఏ భావన ఎంపీసీ మొదటి సంవత్సరం ఎంపీసీ 467/470 గాను స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన ఎంజీఎం కాలేజీ విద్యార్థి స్వగ్రామం ఊరందూర్ కావడం గర్వంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారు మరియు ఎంజీఎం కాలేజ్ ప్రిన్సిపల్ వి.ఎస్. రత్నం మరియు ఎంజీఎం కాలేజీ ఏవో మహాదేవన్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఎమ్మెల్యే పద్మావతి కాళ్ళు మొక్కి వేడుకున్న ఉమామహేశ్వరి

**తన భర్త మరణానికి కారకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి**

**ఎస్ ఐ కేసును పక్కదోవ పట్టిస్తున్నడన్న ఉమామహేశ్వరి**

**తానిచ్చిన ఫిర్యాదు కాకుండా పోలీసులు రాయించిన ఫిర్యాదుపై తనతో సంతకం**

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అంతా మాయ.**

**బాధితురాలికి ఇప్పటికైనా అన్యాయం జరిగేనా**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 15

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మోసం చేసి తన భర్త చావుకి కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలంటూ సోమవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాళ్ళు ముక్కుతూ బాధితురాలు ఉమామహేశ్వరి వేడుకుంది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్ల ధన దాహానికి భలై మార్చి19 అర్ధరాత్రి తన భర్త సుబ్బారావు ఆత్మహత్య చేసుకొని మరణించేలా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని తప్పుడు డాక్యుమెంట్లతో ఫాల్స్ రిజిస్ట్రేషన్ చేయించిన అన్నెం వెంకటరెడ్డి, కొనగంటి నాగిరెడ్డి,పల్లి పుల్లారావు లతో పాటు బాణోతు శంకర్ నాయక్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని కలిసి తన గోడును వెల్లడించింది. తన భర్త మరణానికి కారకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినా హుజూర్ నగర్ ఎస్ఐ కాలయాపన చేస్తున్నారని తాను రాయించి ఇచ్చిన ఫిర్యాదు కాకుండా పోలీసులతో ఆల్రెడీ రాయించి ఉంచిన మరో ఫిర్యాదుపై తనతో సంతకం చేయించి స్థానిక ఎస్ఐ కేసును పక్క దోవ పట్టిస్తున్నారని తనకు న్యాయం చేయాలని ఉమామహేశ్వరి ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం అందించింది.





# కనుమ మారెమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మడకశిర

# నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప





మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

మడకశిర పట్టణంలో భక్తిశ్రద్ధలతో, కన్నులపండుగగా నిర్వహిస్తున్న కనుమ మారెమ్మ జాతరలో మడకశిర వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప మడకశిర పట్టణ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితులు ఈరలక్కప్పకు పూలమాల,శాలువాతో సన్మానం చేసి, తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం మళ్ళినాయకనపల్లి గ్రామం లో ప్రతాప్ రెడ్డి నివాసంలో విందు కార్యక్రమానికి హాజరు అయ్యి పార్టీ నాయకులతో సమావేశం జరిపి పార్టీ స్థితి గతులను అడిగి తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ రాబో యే రోజులు మనమందరం పార్టీ కోసం కష్టపడి మన జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకొందామని కష్ట పడి పని చేసిన నాయకులకు రాబోయే రోజుల్లో పార్టీలో మంచి గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల ్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడకుండా ధైర్య ంగా గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయవ లసిందిగా తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసిం హమూర్తి, రవిశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శేషాద్రి, టీడీ పల్లి రంగనాథ్, మురళి,కృష్ణ రెడ్డి, తిమ్మారెడ్డి, సురేష్, జగన్, సోమశేఖర్, నవీన్, యంజారప్ప, తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# పట్టాలిస్తారా గుడిసెలు వేసుకోమంటారా @ దళితులు

స్వర్ణ సాగరం సూళ్లూరుపేట ఏప్రిల్ 15 :



సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయంలో ముట్టడించిన దళితులకు మద్దతు పలికిన సిపిఎం.ఈ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని బుచ్చినాడు కండ్రిక మండలం కనవన్నం బేడు దళితులు గ్రామంలోని సర్వే నంబరు 252 253 254 లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సుదీర్ఘ కాలం నుండి పోరాటాల చేపడుతున్న రాజకీయ పలుకుబడి ధనబలం ఉన్నవారికి అందులో ఇళ్ల పట్టాలి ఇవ్వడం ఇటీవల ఒక పెత్తందారి రియాల్టర్ వ్యాపారి పై సర్వే నెంబర్లు భూములకు కంచను ఏర్పాటుచేసిన అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదంటూ మండిపడుతూ రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిను స్వయంగా రెవెన్యూ అధికారులే పెత్తందారులతో చేతులు కలిపి తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని పలు అనుమానాలు త్రావెత్తుతున్నాయినీ విమర్శించారు.సదరు భూములను



పరిరక్షించకుండా ఉంటే కనవనబేడు దళితులు పెత్తందారీ వేసిన కంచెను దళితులు తొలగించడం జరిగిందని తెలిపారు.సదరు భూములను పేదల దళిత కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.సదరు విషయంపై బుచ్చినాయుడు కండ్రిగ మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద గత 35 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయమును మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో దళితులు ముట్టడించి, కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. పట్టాలివ్వండి మేము గుడిసెలు వేసు కుంటాం అంటూ నిరసన చేపట్టారు అనం తరం ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దళితులకు తక్షణం న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని లేనియెడల ప్రభుత్వ వ్యతిరేకంగా నిరసనలు చేపడతామని సూళ్లూరుపేట ఆర్డీవోకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గం బి ఎన్ కండ్రిక మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు రమణయ్య షణ్ముగం గురవమ్మ బాబు వీరాస్వామి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# అరగొండ మేజర్ గ్రామపంచాయతీ పైభాగం గ్రామం నందు నూతన సిసి రోడ్ నిర్మాణం



తవణంపల్లె స్వర్ణసాగరం ఏప్రిల్-15

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా అరగొండ గ్రామానికి పక్కనే ఉన్న పై మాగం గ్రామం నందు సర్పంచ్ మల్లు దొరై మ రియు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని నాలుగు వీధులలో నూతన సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది. మట్టి రోడ్డులో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గమనించిన సర్పంచ్ సిసి రోడ్డు నిర్మాణం ద్వారా గ్రామాభివృద్ధి జరుగుతుంది అని 4 వీధులలో సీసీ రోడ్ నిర్మాణం చెప్పట్టడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లుదొరై, ప్రశాంత్ కుమార్, వార్డ్ మెంబర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.'

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కోసం ఆన్ లైన్ దరఖాస్తులు

అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

మండలంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఆర్థిక రుణాలు పొందడానికి ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గణేష్ కోరారు. నేటి నుంచి మే నెల 10 వ తేది వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన అర్హతలు ప్రకారం లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి., కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి. లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్ కు చెంది ఉండాలి.వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్ల కలిగి ఉండి దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలి.స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ ఉండాలన్నారు. అదేవిధంగా ఆధార్ కార్డు,లింక్ అయిన ఫోన్ నెంబర్ ,రేషన్ కార్డు, కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం రవాణాకు సంబంధించి అయితే డ్రైవింగ్ లైసెన్స్. తదితర రికార్డులు కలిగి ఉండాలని ఆయన కోరారు.

# రెయిన్బో విద్యార్థి అభిషేక్ కు గోల్డ్ మెడల్



రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

రెయిన్బో పాఠశాల విద్యార్థి అభిషేక్ కు పాఠశాల కరస్పాండెంట్ అతావుల్లా ఖాన్ గోల్డ్ మెడల్ అందజేసి అభినందనలు తెలిపారు. పట్టణంలోని రెయిన్బో పాఠశాల నందు రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి అభిషేక్ చదువుల్లో అత్యుత్తమంగా ముందుకు సాగుతూ అన్ని సబ్జెక్టులలో ఉత్తమ మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. ఏఎన్ఆర్ కాలనీకి చెందిన అభిషేక్ చదువులోనే కాకుండా క్రీడారంగం చెస్ లో కూడా రాణిస్తుండడంతో రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్ అతవుల్లా ఖాన్ ప్రశంస పత్రం గోల్డ్ మెడల్ అందజేసి ఆశీర్వదించారు. అన్ని సబ్జెక్టుల్లో అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యంకు విద్యార్థి తల్లిదండ్రులు రాజేష్, రోసీ, తంగమణి, గోపి కృతజ్ఞతలు తెలిపారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం



గుడిపాల స్వర్ణ సాగరం ఏప్రిల్ 15

గుడిపాల ప్రతి ఒక్కరు పౌష్టికాహారం పోషకాలు నిండిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి సాధ్యపడుతుందని వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ అన్నారు మంగళవారం వసంతాపురం సచివాలయం నందు పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రజనీకాంత్ స్థానిక ఎంపిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాలు పండ్లు తాజా కూరగాయలు ఆకుకూరలు వంటి పౌష్టిక విలువలు కూడిన ఆహారాన్ని తగినంతగా తీసుకోవాలని తద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు వీలు పడుతుందని పిలుపునిచ్చారు అనంతరం పౌష్టికాహారంతో కూడిన పదార్థాలను ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాల సూర్యనారాయణ వీఆర్వో శ్రీనాథ్ సచివాలయ సిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొనండి

బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 15




చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం పరిధిలోని రాగిమానుపెంట పంచాయతీ దళితవాడలో రాగి మానుపెంట తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జి రామినేని బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకును ప్రారంభించబడినని రామినేని బాలకృష్ణ నాయుడు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈ ఆకులు వేస్ట్ అని పడేస్తున్నారా?



మనకు ఎన్నో రకాల కూరగాయలు, ఆకు కూరలు అందుబాటులో ఉన్నాయి. అన్ని మన ఆరోగ్యానికి మేలు చేసేవే. ముఖ్యంగా ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఆరోగ్యానికి సంజీవనిలా పనిచేస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆకుకూరల్లో కొవ్వు తక్కువగా ఉంటుంది. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్ కూడా పుష్కలంగా ఉన్నాయి. ఆకు కూరలు తినడం ద్వారా మలబద్ధకాన్ని నివారించవచ్చు. ఆకుకూరల్లో విటమిన్ ఎ, సి, అలాగే కాల్షియం పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్ మాదిరిగానే బీట్‌రూట్ ఆకుల్లో కూడా పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, సి, బి6తో పాటు ఐరన్ వంటివి సమృద్ధిగా లభిస్తాయి. బీట్‌రూట్ ఆకులు తింటే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఎందుకంటే బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ సి కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధకశక్తిని పెంచుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో కరిగే ఫైబర్, కరగని ఫైబర్ ఉంటుంది. ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్ ఆకులు తింటే గట్ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. జీర్ణ సమస్యలు రావు. బీట్‌రూట్ ఆకులు తింటే ఫెర్టిలిటీ రేటు పెరుగుతుంది. ఇందులోని ఫోలేట్ శిశువు ఎదుగుదలకు సహాయపడుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో నైట్రేట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్‌ను పెంచుతాయి. రక్తపోటును కంట్రోల్ చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ ఎ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బీట్‌రూట్ ఆకుల్లో మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ డి అధిక మోతాదులో లభిస్తుంది. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యవంతంగా మార్చుతాయి. బీట్‌రూట్ ఆకుల్లో ఉండే విటమిన్ బి6 మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బీట్‌రూట్ ఆకులు తింటే మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బీట్‌రూట్ ఆకులు తింటే వయస్సుతో పాటు వచ్చే కంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాదు.. బీట్‌రూట్ ఆకుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన ఫీల్ అందిస్తుంది. ఫలితంగా తక్కువ తింటారు. దీంతో బరువు తగ్గొచ్చు. సూప్స్, సలాడ్స్ రూపంలో వీటిని తీసుకోవచ్చు.

# దొండకాయలను తింటే ఇన్ని లాభాలా?





దొండకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవిలో ఎక్కువగా లభించే ఈ కూరగాయలో ఫైబర్, నీటి శాతం చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికీ, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దొండకాయల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నీటి శాతం కూడా అధికంగా ఉంటుంది. దొండకాయల్లో విటమిన్ ఏ, విటమిన్ సి ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. ఇందులో ఉండే కాల్షియం, పొటాషియం, ఐరన్ ఎముకల, కండరాల ఆరోగ్యానికి సహాయపడతాయి. దొండకాయల్ని తినడం వల్ల షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. దొండకాయల్లోని పోషకాలు ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం చూపుతాయి. డయాబెటిస్ రిస్క్‌ను తగ్గిస్తాయి. దొండకాయల్లో ఉండే బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కణాల ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కాపాడతాయి. దొండకాయలలో ఫైబర్ ఎక్కువగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. దొండకాయలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు. బరువు అదుపులో ఉంటుంది. దొండకాయల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వాపులు, నొప్పులు వంటి సమస్యలను తగ్గిస్తాయి. దొండకాయలు తింటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. దొండకాయలు లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి లివర్ డ్యామేజ్ అవ్వకుండా చూస్తాయి. దొండకాయలు తింటే శరీరంలో, కాలేయంలో పేరుకుపోయిన మలినాలు తొలగుతాయి. దొండకాయల్ని తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఊపిరితిత్తుల సమస్యలను తొలగిస్తాయి. దొండకాయల్లో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్- ఏగా రూపాంతరం చెందుతుది. ఇది కంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడతుంది. దొండకాయలు తింటే కంటి సమస్యలు రావు. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని తగ్గించడానికి సహాయపడతాయి.

# ఈ పప్పులో నాన్ వెజ్ కంటే ఎక్కువ ప్రోటీన్ ఉంటుంది..!



పెసరపప్పుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు. ఇందులో ఉన్న ప్రోటీన్, ఫైబర్, ఐరన్, ఫోలేట్ వంటి పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. మాంసాహారాన్ని తీసుకోని వారు ప్రోటీన్ కోసం పెసరపప్పును ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పెసరపప్పు అంటేనే పోషక విలువలతో నిండి ఉంటుంది. సాధారణంగా మనం చికెన్, మటన్, గుడ్లలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందనుకుంటాం. కానీ పెసరపప్పులో ఉండే ప్రోటీన్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. మాంసాహారాన్ని తినని వారికీ ఇది బాగా ఉపయోగపడుతుంది. ప్రత్యేకంగా శాకాహారులు ఈ పప్పును తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్‌ను పొందవచ్చు.ఈ పప్పులో కేవలం ప్రోటీన్ మాత్రమే కాదు.. ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫోలేట్, విటమిన్ బి6 వంటి అవసరమైన పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలో అనేక విధాలుగా పనిచేస్తాయి. ముఖ్యంగా ఎముకలకు, కండరాలకు బలాన్ని ఇస్తాయి. దాంతో పాటు నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తాయి.పెసరపప్పులో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు మంచి మద్దతు ఇస్తుంది. గ్యాస్, అజీర్తి, మలబద్దకం వంటి సమస్యల నుంచి బయటపడటానికి ఇది సహాయపడుతుంది. ఇది తినడం అలవాటుగా మార్చుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు సహజంగా తగ్గుముఖం పడతాయి.మలబద్దకం సమస్యతో చాలా మంది ఇబ్బంది పడతారు. ముఖ్యంగా పెద్దలకే కాదు.. పిల్లల్లో కూడా ఇది ఎక్కువగా కనిపిస్తోంది. అలాంటి సమస్యలకు పెసరపప్పు మంచి సహాయకారి. ఇది క్రమం తప్పకుండా తింటే మలబద్ధకం తగ్గి, శరీరం హైడ్రేట్‌గాను, శుభ్రంగాను ఉంటుంది. రక్తహీనత సమస్యలు ఉన్నవారికి కూడా పెసరపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఐరన్ వల్ల ఎర్ర రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది శరీరానికి తగినంత శక్తిని అందిస్తుంది. అధికంగా అలసట, బలహీనత వంటివి ఉండే వారికి ఇది తినమని సూచిస్తున్నారు. పెసరపప్పులో ఉన్న మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. ఇవి రక్తనాళాల్లో ఒత్తిడి తగ్గిస్తాయి. దాంతో రక్తప్రసరణ సరిగా జరిగి హైపర్‌టెన్షన్ సమస్యలు దూరమవుతాయి. ఈ పప్పు తినడం వల్ల ఒత్తిడి తగ్గే అవకాశం కూడా ఉంటుంది.ఇది తినడం వల్ల శరీరానికి తగిన శక్తి లభిస్తుంది. రోజువారీ పనులలో చురుకుగా ఉండాలంటే శక్తి అవసరం. పెసరపప్పు తీసుకుంటే శక్తి స్థాయిలో మెరుగుదల కనిపిస్తుంది. ఇది ముఖ్యంగా వ్యాయామం చేసే వారి కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పెసరపప్పును ఉప్మా, కిచిడీ, పెసరట్టు, పచ్చడి, దోస వంటి వంటకాల్లో వాడొచ్చు. ఇలా వాడటం వలన ఆహారంలో రుచితో పాటు ఆరోగ్యానికి మేలు కూడా కలుగుతుంది.

## ఈ పండు ప్రత్యేకతలేంటో తెలుసా?

మార్కెట్‌లో మనకు ఎన్నో రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. అయితే, వాటిలో మనం కొన్ని రకాల పండ్లను మాత్రమే తింటుంటాం. కొన్ని పండ్లను అసలు రుచి కూడా చూడం. అలాంటి పండ్లలో పియర్ పండు కూడా ఒకటి. ఇవి గ్రీన్ లేదా పసుపు రంగులో ఉంటాయి. వీటి ధర కూడా కాస్త ఎక్కువే ఉంటుంది. కానీ, పియర్ పండ్లను తినడం వల్ల కలిగే లాభాలు మాత్రం అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు చాలా ఉంటాయి. పియర్స్ పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. వీటితో కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. దీంతో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# బెల్లీ ఫ్యాట్ కరిగించే టాప్ బెస్ట్ కూరగాయలు!




పొట్టపై కొవ్వు పేరుకోవడం చాలా మందికి సాధారణ సమస్యగా మారింది. దీన్ని తగ్గించాలంటే సరైన ఆహారపు అలవాట్లు చాలా అవసరం. కొవ్వును కరిగించడంలో సహాయపడే కొన్ని ప్రత్యేకమైన కూరగాయలు ఉన్నాయి. వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే బెల్లీ ఫ్యాట్ తగ్గించడం సులభమవుతుంది. అధిక బరువుతో బాధపడేవారిలో ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం అనేది చాలా సాధారణంగా కనిపించే సమస్య. దీనికి ప్రధాన కారణాలు ఆరోగ్యానికి హానికరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం. ఈ సమస్యను పరిష్కరించాలంటే ఆరోగ్యకరమైన జీవన విధానం పాటించడమే కాదు.. తినే ఆహారాన్ని కూడా సరిగ్గా ఎంచుకోవాలి.కీర దోసకాయ: దోసకాయలు నీటిని అధికంగా కలిగి ఉంటాయి. ఇది శరీరానికి తేలికగా ఉండే ఆహారం. ఇందులో ఉన్న తక్కువ కేలరీలు, అధిక నీరు కారణంగా తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. తద్వారా ఎక్కువ తినాలనిపించదు. ఇది బరువు తగ్గేందుకు సహకరించడమే కాకుండా.. బెల్లీ ఫ్యాట్ కరిగించడంలోనూ సహాయపడుతుంది. దోసకాయను రసం, సలాడ్, చట్నీ, కూరల రూపంలో తీసుకోవచ్చు.

పాలకూర: పాలకూరలో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల శరీరంలో జీర్ణ ప్రక్రియ మెరుగవుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తిన్నపుడు కడుపు త్వరగా నిండిపోతుంది. దీని వల్ల దీర్ఘకాలం ఆకలి వేయదు. పాలకూరలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

ఆస్పరాగస్: స్పరాగస్ అనేది మనకు అంతగా పరిచయం లేని కూరగాయ అయినా.. దీనిలో ఉన్న పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది తక్కువ కేలరీలతో ఉండటం తో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్‌ను కూడా సమృద్ధిగా అందిస్తుంది. ఆస్పరాగస్ తినడం వలన కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా మళ్లీ తినాలనిపించదు. ఇది బరువు నియంత్రణలో సహాయపడటమే కాకుండా.. కొవ్వు కరిగించడంలోనూ ఉపయోగపడుతుంది. కాలీఫ్లవర్: కాలీఫ్లవర్ అనేది బరువు తగ్గించడంలో సహాయపడే అద్భుతమైన కూరగాయ. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండడం వల్ల శరీరానికి తేలికగా ఉంటుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉండటంతో ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. కాలీఫ్లవర్‌ను కూరగా లేదా రైస్ సబ్‌స్టిట్యూట్‌గా కూడా ఉపయోగించవచ్చు.

బ్రొకోలి: బ్రొకోలిలో విటమిన్ సి, కాల్షియం, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థకు మేలు చేస్తాయి. బ్రొకోలిని తినడం వలన గట్ హెల్త్ మెరుగవుతుంది.. శరీర బరువు నియంత్రించబడుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉన్న హానికరమైన పదార్థాలను బయటకు పంపించడంలో సహాయపడతాయి. ఇది పొట్టపై ఉండే కొవ్వును కరిగించడంలో సహకరించే ముఖ్యమైన కూరగాయ. బరువు తగ్గాలంటే ప్రత్యేకమైన మాయాజాలం అవసరం లేదు. సరైన ఆహారం, సరైన అలవాట్లు ఉంటే మీ శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడం చాలా సులభం. ఈ ఐదు కూరగాయలను మీ డైట్‌లో భాగంగా చేసుకుంటే బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం అంత కష్టంగా ఉండదు. ఆరోగ్యంగా, చురుకుగా జీవించాలంటే ఈ చిన్న మార్పులు చేయడం చాలా అవసరం.

# ఉదయాన్నే ఒక స్పూన్ నెయ్యిని ఇలా తీసుకుంటే..



రోజూ ఉదయం ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీళ్లలో కొన్ని వస్తువులు కలిపి తీసుకుంటే..ఊహించని ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కూడా చెక్ చెప్పవచ్చు అంటున్నారు. అంతేకాదు.. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తీసుకుంటే ఎంతటి రోగమైనా ఇట్టే మాయమౌతుందని నిపుణులు చెబుతున్నారు. ఆహారపు అలవాట్లు, జీవశైలి, కొన్ని రకాల చిట్కాలు పాటిస్తుంటే శరీరం ఎప్పటికీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటుందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మన రోజువారి అవాట్లతో మన శరీరాన్ని అన్ని రకాల వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చునని చెబుతున్నారు. అందులో భాగంగా మనం ప్రతి రోజూ ఉదయాన్నే తీసుకునే ఆహారం కూడా అతి ముఖ్యమైనది. చాలా మందికి ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లు తాగే అలవాటు ఉంటుంది. ఇది చాలా రకాలుగా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో గోరు వెచ్చని నీళ్లలో కొన్ని వస్తువులు కలిపి తీసుకుంటే..ఊహించని ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కూడా చెక్ చెప్పవచ్చు అంటున్నారు. అంతేకాదు.. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తీసుకుంటే ఎంతటి రోగమైనా ఇట్టే మాయమౌతుందని నిపుణులు చెబుతున్నారు. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న నెయ్యి వేడి నీటిలో కలిపి తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వేడి నీటిలో నెయ్యి కలిపి ఖాళీ కడుపుతో తాగితే మలబద్ధకం తగ్గి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. నెయ్యి కలిపిన వేడి నీళ్లు తాగితే పొట్ట చుట్టూ ఉండే కొవ్వు కూడా తగ్గుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న నెయ్యి మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్న నెయ్యి ఎముకల బలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. దీంతో కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పుల వంటివి కూడా తగ్గుతాయి. గోరువెచ్చని నీటిలో నెయ్యిని కలిపి తీసుకోవటం వల్ల బాడీ డీటాక్స్ అవుతుంది. కొలెస్ట్రాల్ బర్న్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతారు. శరీరం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ అందుతాయి. ఇవన్నీ కూడా మనలో రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. కిడ్నీల ఆరోగ్యానికి సపోర్ట్ చేస్తుంది. ఇది మొత్తం ఆరోగ్యానికి చాలా మంచిది. నీళ్లలో నెయ్యి కలిపి తాగడం వల్ల పేగులు పొడిబారడంతోపాటు జీర్ణశక్తి మెరుగుపడుతుంది. దీనివల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. గోరువెచ్చని నీళ్లలో నెయ్యి కలిపి తాగడం వల్ల కళ్లకు కూడా మేలు జరుగుతుంది. అంతేకాదు చర్మానికి కూడా చాలా మంచిది. నెయ్యి చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.